# శ్రీ భద్రాచల రామదాసు కీర్తనలు

## రాగము - సావేరి - ఆదితాళము

దినమే సుదినము - సీతారామ
స్మరణమే పావనము

ప్రీతినైనఁ బ్రాణ - భీతినైన గలిమి
చేతనైన మి - మ్మేరీతి దలచిన॥ ॥దినమే॥

అర్థాపేక్షను దినము వ్యర్థము గాకుండ
సార్థకముగ మిమ్ము - ప్రార్థనచేసిన॥ ॥దినమే॥

మృదంగతాళము తం-బుల శ్రుతి గూర్చి
మృదురాగముల గీత-ములు పాడిన విన్న॥ ॥దినమే॥

వాసిగ శ్రీహరి-దాసుల గూడుక
వేయుచు గంతులు వాసుదేవుని బాడు॥ ॥దినమే॥